క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముప్పాళ్ల: 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ముప్పాళ్ళలో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనులు కారణంగా ఈ నెల 16వ తేదీన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ పీ రవికిరణ్ బుధవారం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర సన్నాహక సమావేశం

సత్తెనపల్లి: సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమం ఈ నెల 22న సత్తెనపల్లిలో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఈ నెల 16న ఉదయం 9 గంటలకు నియోజకవర్గ స్థాయిలో సన్నాహక సమావేశం జరుగుతుందని మంత్రి అంబటి కార్యాలయ వర్గాలు బుధవారం తెలిపాయి. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్‌లు, సహకార సంఘాల చైర్మన్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సచివాలయాల కన్వీనర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ముఖ్య నాయకులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, సోషల్ మీడియా కన్వీనర్‌లు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

18న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అచ్చంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ఈ నెల 18న మధ్యాహ్నం 2.00గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం బుధవారం తెలిపారు. ప్రభుత్వ శాఖల పనితీరుపై చర్చించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావలసినదిగా కోరారు. జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విధిగా హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

దంతాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలి

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): శరీర భాగాల్లో దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని, లేకుంటే మరికొన్ని శారీరక అనారోగ్యాలకు కారణమవుతుంటాయని శ్రీసాయికృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు పీ శివరామకృష్ణ చెప్పారు. మండలంలోని గోళ్ళపాడులోని కేజీబీవీ పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు ఉచిత దంతపరీక్షలు, అనాథ పిల్లలకు చలికోట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. వైద్యులు శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రోజు రెండుసార్లు దంతాలను శుభ్రపరచుకోవాలని, దీని వలన దంత సమస్యలకు దూరంగా ఉండవచ్చన్నారు. విద్యార్థినులకు దంత పరీక్షలు నిర్వహించి సమస్యలున్న వారికి మందులు, పేస్టులు అందించారు. అలాగే సత్తెనపల్లికి చెందిన నాని స్టిక్కరింగ్‌పాయింట్ వారు అనాథ పిల్లలకు చలికోట్లు పంపిణీ చేశారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, పాఠశాల ప్రిన్సిపల్ రూబీస్సుర్లాలత, ఏఎన్ఎం రాణి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నేడు చీమలమర్రి ఉప సర్పంచ్ పదవికి ఎన్నిక

నకరికల్లు: మండలంలోని చీమలమర్రి గ్రామ ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. గ్రామంలోని 6వ వార్డు మెంబరైన ముప్పాళ్ల శివకుమారి ఉప సర్పంచ్‌గా ఉన్నట్లు తెలిపారు. కాగా స్వచ్ఛందంగా ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయ్యిందని అన్నారు. ఈ మేరకు గురువారం ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

19న చామర్రులో బ్రాహ్మణ కార్తీక వనసమారాధన

అచ్చంపేట: పవిత్ర కృష్ణానది ఒడ్డున గల చామర్రు, విఘ్నేశ్వర ఆలయానికి సమీపంలోని వెంకటరాజావారి తోటలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్తీక వనసమారాధన నిర్వహించనున్నట్లు నిర్వహకులు ఉప్పల శ్రీనివాసమూర్తి తెలిపారు. 19న ఉదయం 6.30 గంటలకు వరసిద్ధి వినాయక స్వామివారికి, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామివారికి అభిషేకం, రుద్రహోమం, ధాత్రీపూజలు జరుగుతాయన్నారు. 8 గంటలకు అల్పాహారం, 9 గంటలకు వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామివారికి శుద్ధషష్టిని పురస్కరించుకుని శాంతికళ్యాణం, దంపతిపూజ నిర్వహిస్తామన్నారు. బాలబాలికలకు క్రీడలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విందు ఏర్పాటు చేసి, 4 గంటలకు పోటీల విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.

వ్యక్తి అదృశ్యం



పెదకూరపాడు: పెదకూరపాడు గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మునగోటి శివన్నారాయణ(65) ఈనెల 9న తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు హాజరవుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లి నేటి వరకు తిరిగి ఇంటికి రాలేదు. అంత్యక్రియలకు హాజరు కాలేదని, బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదని భార్య శివకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



మల్లాదిలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జ్వాలా



అనుపాలెం గ్రామ సచివాలయం వద్ద డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం, నాయకులు



లంకెలకూరపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న నిమ్మకాయల రాజనారాయణ



మాచాయపాలెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎంపీపీ, పార్టీ నాయకులు



వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు

భావితరాల భరోసాకు జగనన్నే కావాలి

- వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగభూషణ్ రెడ్డి
- కంటెపూడి గ్రామంలో అట్టహాసంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

సత్తెనపల్లి: భావితరాల భరోసా కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సత్తెనపల్లి మండలం కంటెపూడిలో బుధవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలోకి రెండోసారి తీసుకురావాలన్నారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాలుగున్నరేళ్లలో ఒక్క కంటెపూడి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ.23,96,32,510 లబ్ధి చేకూరిందన్నారు. ముందుగా సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం అక్కడే నిద్రకు ఉపక్రమించారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తంరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మదమంచి రాంబాబు, మండల నాయకులు షేక్ ఎలవర్తిపాటి ఇస్మా, సంకటి శ్యాంసన్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొంతు వెంకటరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, కంటెపూడి, కట్టావారి పాలెం సర్పంచ్‌లు యిపరాపట్నం యమునా బొబ్బిలి, మదమంచి పార్వతి కుమారి, కంటెపూడి ఉపసర్పంచ్ కళ్ళం రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మందాళ్ళ శంకరారెడ్డి, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్లాదిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

అమరావతి: మండల పరిధిలోని మల్లాది గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ప్రారంభించారు. తొలుత సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రూ.21.19 కోట్లు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల రూపంలో మల్లాది గ్రామానికి అందించారన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి అమలు కావాలంటే వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. భవిరిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంపా వాసు ఈవోపీఆర్డీ గంగాధర్, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కంటెపూడిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న డాక్టర్ గజ్జల, నాయకులు

వైఎస్సార్‌సీపీకి విశేష ఆదరణ

నకరికల్లు: రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీకి విశేష ఆదరణ ప్రజల నుంచి పెరుగుతుందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని చీమలమర్రి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలో పార్టీజెండాను, సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డీబీటీ ద్వారా రూ.16.88 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5.89 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2.26 కోట్లు చీమలమర్రి గ్రామంలో నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోనే బస చేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసి సభ్యుడు జూనెబోయిన హరీష్, సర్పంచ్ బత్తుల ఉపేంద్ర, సొసైటీ అధ్యక్షుడు కావేటి రామారావు, ఎంపీటీసీ సభ్యుడు తిరుమలశెట్టి సాంబయ్య, దేవరశెట్టి శ్రీనివాసరావు, చిమటా నాగాంజనేయులు, పెమ్మసాని చంద్రం, వెంకట్రామయ్య, ముప్పా నాగేశ్వరరావు, కామర్తి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి జాముడు తదితరులు పాల్గొన్నారు.



చీమలమర్రిలో సంక్షేమ అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జలవనరులశాఖ మంత్రి అంబటి

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

అచ్చంపేట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలన్నా, అర్హులందరికి నేరుగా డబ్బులు జమ కావాలన్నా మళ్లీ జగనే సీఎం కావాల్సిన అవసరం ఉందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య అన్నారు. మండలంలోని చల్లగరిగలో బుధవారం సాయంత్రం ఎందుకు మళ్లీ జగనే సీఎం కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జండా ఆవిష్కరించారు. గ్రామం నడిబొడ్డులోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమలవుతున్న పథకాల డిజిటల్ బోర్డుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీఎం జగన్ పాలనలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలలో ఏడాదికి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. మళ్లీ మరొక్కసారి వైఎస్సార్ సీపీకి అవకాశం ఇచ్చి, రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే జగన్‌ని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగసాని నరసింహారెడ్డి, సర్పంచ్ యాంపొంగు మరియదారు, గ్రామ పార్టీ కన్వీనర్ పరిమి గురునాథం, సచివాలయాల కన్వీనర్ పుల్లయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పున్నారెడ్డి, తుపాకుల సాంబయ్య పాల్గొన్నారు.

లంకెలకూరపాడులో వై ఏపీ నీడ్స్ జగన్...

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు మార్కెట్‌యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొని గ్రామ సచివాలయంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలో వివరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో బస చేశారు. మాజీ వైస్ ఎంపీపీ రామలింగారెడ్డి, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మలిరెడ్డి అనూష, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పున్నారెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వీరారెడ్డి, బ్రహ్మారెడ్డి, సచివాలయ కన్వీనర్లు శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: రాష్ట్ర భవిష్యత్తు కోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ సీనియర్‌నాయకుడు, న్యాయవాది పక్కాల సూరిబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని 1,30, 31 వార్డులకు సంబంధించి రంగా కాలనీలోని సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రానికి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనకు, జగన్‌మోహన్ రెడ్డి పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల లబ్ధి జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి మళ్లీ అవసరమన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మూడు వార్డులకు మొత్తం రూ.33,23,76,639 లబ్ధి చేకూరిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును,వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అక్కడే బసకు ఉపక్రమించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పార్టీ నాయకులు వరికల్లు కోటేశ్వరరావు, ఉల్లంఘుల విజయలక్ష్మీ, ఆకుల స్వరూప, కొణతం స్వాతి, ఆకుల హనుమంత రావు, శిరిగిరి వెంకట్రావు, డాక్టర్ అమరేంద్ర, కాటుమాల డేవిడ్, తెనాలి శ్రీనివాసరెడ్డి, చేవూరి మధు, రాజరపు శివనాగేశ్వరరావు, వరికల్లు కోటిలింగం, సుమిత్రా, మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్దాం

నాగవరం(క్రోసూరు): జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలియజేసి జగనన్నను వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరాన్ని వివరంగా చెబుదామని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోని నాగవరం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెలది అప్పారావు అధ్యక్షతన ముఖ్యఅతిథులుగా ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, సచివాలయ కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు. గ్రామ సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ ఫలాల డిస్‌ప్లేబోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ గ్రామంలో జగనన్న పాలనలో, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సారథ్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. గ్రామ పార్టీ కన్వీనర్ సుభాని, సహదేవరెడ్డి, ఆవుల కోటయ్య, దేవదానం, ప్రభాకరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన

బెల్లంకొండ: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మాచాయపాలెం గ్రామంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యాక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీపీ మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, అవినీతి రహిత పాలనకు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు వివరించేందుకు 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మండల సచివాలయ కన్వీనర్ గాదె మిల్లు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు అహ్మద్ పాషా, బూదాటి మరియదాసు, గ్రామ సర్పంచ్ రామనబోయిన ఆదిగోపాలరావు, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, మర్రి ప్రసాదరెడ్డి, చింతారెడ్డి సాయిరెడ్డి, గ్రామ నాయకులు భూపాల్‌రెడ్డి, కొండెబోయిన శ్రీను, రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహ సారథులు పాల్గొన్నారు.

దళారీలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు

రాజుపాలెం: దళారీలు, మధ్యవర్తులు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాల లబ్ధి వారి ఖాతాలకే జమ అవుతున్నందున మరలా సీఎంగా జగనే కావాలని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని అనుపాలెం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి పథకాలతో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును మాజీ ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే యర్రం మాట్లాడుతూ మీ గ్రామంలో సంక్షేమం, అభివృద్ధికి జగన్ ప్రభుత్వం రూ.26 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వానికి ఇప్పుడు వైఎస్సార్ ప్రభుత్వానికి తేడా తెలుసుకుని జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబుకు మద్దతు తెలపాలని కోరారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల కన్వీనర్ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిబండ్ల అశోక్, వైస్ సర్పంచ్ గంధం కుమారి, మార్కెట్ డైరెక్టర్ నల్లగొర్ల తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, అన్నపురెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నకరికల్లు: చిన్ననాటి నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తకపఠనం అలవర్చుకుంటే విద్యతో పాటు జీవితంలో రాణించవచ్చని గ్రంథాలయాధికారి కేసరి రమణారెడ్డి సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో తెలుగు, ఆంగ్లం దినపత్రికలు, పుస్తకాలను చదవాలని సూచించారు. విద్యార్థులకు పలురకాల పుస్తకాలను పరిచయం చేశారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీ

పెదకూరపాడు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పెదకూరపాడులోని డాక్టర్ వైఎస్సార్ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయ అధికారి కొర్రపాటి వాణి మాట్లాడుతూ గ్రంథాలయాల ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

క్రోసూరు: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం కరిముల్లా అన్నారు. బుధవారం క్రోసూరు గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు.విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు.కరిముల్లా, ఉపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి గ్రంథాలయాలకు వెళ్లడం అలవర్చుకోవాలన్నారు. పుస్తకాలు, దినపత్రికలు చదవటం తెలుసుకోవాలన్నా రు. గ్రంథాలయ అధికారి వై.వీరాంజమ్మ మాట్లాడుతూ ముగింపు వారోత్సవాలలో పోటీ పరీక్షల విజేతలకు బహుమతులు అందచేయనున్నట్లు వివరించారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

సత్తెనపల్లి: పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలకు పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. అధ్యాపకుడు సీహెచ్ ఉమామహేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలబాలికలు ఉన్నత స్థితికి బాటలు వేసుకోవాలి

సత్తెనపల్లి: బాలబాలికలు వారికి ఉన్నటువంటి హక్కులు, అవకాశాలను అర్థం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగటానికి బాటలు వేసుకోవాలని కట్టమూరు జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం రత్తయ్య అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కట్టమూరు జెడ్పీహెచ్ఎస్‌లో బాలల హక్కులపై బుధవారం అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ బాల్యంలో పెళ్లిళ్లు భావితరాలకు ఉరితాళ్ళు అని, బాల్యవివాహాలు అంతం చేద్దాం, చట్ట ప్రకారం ఆడపిల్లలకు 18, మగ పిల్లలకు 21 సంవత్సరాలకు పెళ్లిళ్లు చేయాలన్నారు. అవగాహన, ర్యాలీలో స్కూలు టీచర్స్ పాల్గొన్నారు.

బొల్లవరం(ముప్పాళ్ళ): బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు కలుగుతాయని ఎంఈఓ సీతారామిరెడ్డి చెప్పారు. మండలంలోని బొల్లవరం జెడ్పీహెచ్ఎస్‌లో డీబీఆర్సీ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు బాల్యవివాహాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ సీతారామిరెడ్డి మాట్లాడుతూ చదువును ఇష్టంగా చదువుకోవాలన్నారు. చదువు ద్వారానే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీబీఆర్సీ మహిళా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ, మహిళా పోలీస్ ఎన్.రమ్యకృష్ణ, ఏఎన్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులు ఆదిశేషరెడ్డి, జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోండి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: క్రోసూరు మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన నూతన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పత్తికి కనీస మద్దతు ధర రూ.7020 తో కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొస్తే బయట మార్కెట్ కంటే మంచి ధర లభించే అవకాశముందన్నారు. దళారీ వ్యవస్థలు లేకుండా నేరుగా రైతులే ఇక్కడకు వచ్చి అమ్ముకునేలా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీసీఐ బయ్యర్ ఉమామహేశ్వరరావు మాట్లాడురైతు భరోసా కేంద్రాల్లో ప్రస్తుతానికి ఎకరాకు 6 క్వింటాళ్ల పత్తి అమ్ముకునేందుకు అను మతి ఇస్తారని, త్వరలో దానిని 10 క్వింటాళ్లకు పెంచే అవకాశముందని అన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, యార్డు కా ర్యదర్శి శివశంకరరెడ్డి, పాలకవర్గ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మర్రి శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



క్రోసూరు మార్కెట్‌యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంబూరు

పెన్షనర్లకు సహకారం అందిస్తాం

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పక్కాల సూరిబాబు

సత్తెనపల్లి: చట్టపరంగా ఉన్న అడ్డంకులను తొలగించి ప్రభుత్వ పెన్షనర్లకు న్యాయం కలిగించేలా తమ వంతు సహకారం అందిస్తామని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది పక్కాల సూరిబాబు అన్నారు. పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ యూనిట్ అధ్యక్షుడు బొడ్డు రామారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యుడు అంబటి రాంబాబు, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యేరువ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ లీజు దారుడు జవ్వాజి సాంబశివరావు లీజు ఒప్పందాన్ని అతిక్రమించి పెన్షనర్స్ గదులు ఖాళీ చేయకపోవడం అన్యాయం అన్నారు. అందుకే ధర్నా నిర్వహించవలసి వచ్చిందని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు నరసింహారెడ్డి, మాధవరెడ్డి, వై.ప్రతాపరెడ్డిలకు వివరించారు. భవనాన్ని ఖాళీ చేయించడంలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు మానం సుబ్బారావు, ఆదెయ్యులు హామీ ఇచ్చారు. పలు రాజకీయ పక్షాలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, బార్ అసోసియేషన్ తమ సంఘీభావాన్ని తెలిపాయి. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం నుంచి నాయకులు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, జోజిరెడ్డి, చంద్రయ్య, మురహరిరావు, వెంకటాద్రి, రంగారెడ్డి, మల్లేశ్వరరావు, పోతులూరయ్య, నాసరయ్య, ఆంజనేయులు, జగన్నాథ నాయుడు, ప్రభుదాసు, వెంకట్రావు, ప్రసాద్, రాజు, నరసింహారావు, ఉషారాణి, రమాదేవి, తదితర పెన్షనర్లు లీజుదారుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దారు సురేష్‌కు వినతి పత్రాన్ని అందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు షేక్ సుభాని, ప్రసాద్ రాజ్, రమేష్, ఎన్జీవో నాయకులు ఆలేటి భూషణం, ఆర్టీసీ నాయకులు కోరబండి ఆంతోని, వివిధ రాజకీయ పక్షాల నాయకులు కె.వి. సాంబశివరావు, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, మాధంశెట్టి వేదాద్రి, విజయ్‌కుమార్, నరిశేటి వేణుగోపాల్, గద్దే చలమయ్య తదితరులు ఉన్నారు.

సహకార సంఘాలతో రైతులకు నాణ్యమైన సేవలు

సత్తెనపల్లి: సహకార సంఘాల ద్వారా రైతులకు నా ణ్యమైన సేవలు అందిస్తున్నామని నరసరావుపేట డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రహమతుల్లా అన్నారు. పట్టణంలోని జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో 70 వ సహకార వారోత్సవాల రెండో రోజు కార్యక్రమం బుధవారం జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. చీఫ్ మేనేజర్ ఎంఎస్ కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. రహమతుల్లా మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రుణాలు ఇవ్వడంలో సహకార బ్యాంక్ ముందుంటుందన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసి రైతులకు సేవలందిస్తామన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ రజిని సహకార సూత్రాలను వివరించి సహకార ప్రతిజ్ఞ చేయించారు. నంది రాజుపాలెం పీఏసీఎస్ చైర్‌పర్సన్ భద్రయ్య, పాకాలపాడు, మాదల, నందిరాజు పాలెం, పీఏసీఎస్ సీఈవోలు వెంకటేశ్వరరావు,శ్రీనివాస రావు, కోటేశ్వరరావు, జీడీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్‌శ్రీనివాసరావు, కోపరేటివ్ డిపార్ట్‌మెంటల్ అధికారులు పరిమళ,నరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు బహూకరణ

పెదకూరపాడు : మండల పరిధిలోని 75 త్యాళ్లూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బైరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, ఐడీ కార్డులు, పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందించినట్లు పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ అన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు షూలు, నగదు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన వెంకటరమణ, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ టి.వి.రత్నారావు, ఎంఈఓ సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు శివన్నారాయణ, శంకరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా అవార్డు అందజేత

75 త్యాళ్లూరు జెడ్పీ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు లక్ష్మీ, వెంకటలక్ష్మీ, రమణలకు మదర్‌థెరిస్సా అవార్డు బహూకరించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ, వ్యక్తిత్వం కనబర్చినందుకు అవార్డు అందజేసినట్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చందు తెలిపారు. అవార్డుల కింద నగదుతోపాటు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసినట్లు హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు.